@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625


FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || శుక్రవారం 21, జూన్ 2024 || పేజీలు: 04




# రుణమాఫీకి పరిమితులు?

- పేద రైతులందరికీ న్యాయం..
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లకు నో
- ఐటీ చెల్లించే కొందరికి పూర్తిగా కట్ చేసే యోచన
- సూత్రప్రాయంగా నిర్ణయించిన రాష్ట్ర సర్కారు
- నేడే కేబినెట్ ప్రత్యేక భేటీ..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్ 20:**

రైతుల రుణ మాఫీకి ఆంక్షలు విధించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. అనర్హులకు రుణమాఫీతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదని.. అర్హులందరికీ న్యాయం జరిగేలా రుణమాఫీ ప్రక్రియ ఉంటుందని అధికారులు చెప్తున్నారు. దీనిపై నేడు టీ.కేబినెట్ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. ఈ సమావేశంలోనే పూర్తిస్థాయిలో చర్చించి రుణమాఫీపై ఒక నిర్ణయానికి వస్తారని.. మార్గదర్శకాలకు ఒక రూపం ఇస్తారని తెలిసింది.

**ధనికులు, ప్రముఖులను మినహాయిస్తూ..**

సీఎం కార్యాలయ వర్గాలు, వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల అంచనా ప్రకారం.. ధనికులకు రుణమాఫీ ఎట్టి పరిస్థితుల్లోనూ చేసే అవకాశం లేదు. ప్రస్తుతం కేంద్రం అమలు చేస్తున్నా పీఎం కిసాన్ పథకం కింద.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జెడ్పీ చైర్ పర్సన్లు, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండి ఆదాయ పన్ను చెల్లించేవారిని మినహాయించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేయనున్న రైతు రుణ మాఫీలోనూ ఈ వర్గాలను మిగతా 2లో..


# సింగరేణిని బొందపెట్టింది బీఆర్ఎస్సే..

## బొగ్గు గనుల వేలంలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు

### గనులు సింగరేణికే కేటాయించాలి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి..

**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-జూన్ 20:**




తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణిని పదేళ్లలో బీఆర్ఎస్ సర్వనాశనం చేసి బొంద పెట్టిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. కేంద్రం గనులు, ఖనిజాల చట్టం%-%1957 ను సవరించి దేశంలో బొగ్గుగనులకు వేలం నిర్వహించేలా చట్టం చేస్తే 2015లో ఈ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు పలికిందని, తెలంగాణ ప్రయోజనాల కోసమే ఆలోచించి ఉంటే బిల్లును వ్యతిరేకించి ఉండేవారన్నారు. అయితే, ఇప్పుడు బీఆర్ఎస్, బీజేపీ నేతలు చెబుతున్న మాటలు తెలంగాణ ప్రజలకు నష్టం కలిగించేలా ఉండగా.. దొంగే దొంగ అన్న చందంగా బీఆర్ఎస్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. భట్టి గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మాట్లాడారు. సింగరేణిలో 42 వేల మంది ఉద్యోగులు, 26 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తుండగా, రాష్ట్రంలోని 40 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతోందన్నారు. అయితే, త్వరలో 22 బొగ్గు గనులు మూసివేతకు గురికానుండగా, మిగతా 2లో..




# నిరుద్యోగ యువత ఆందోళన

- నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ ధర్నా

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్20:**

రాష్ట్రంలోని నిరుద్యోగులు ధర్నాల బాట పట్టారు. గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ఈ ధర్నాకు పలు మిగతా 2లో..

# ఐదేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు

- మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికే 'మహిళా శక్తి'
- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క..

వివరాలు 02లో..



# కాంగ్రెస్ ఎమ్మెల్యే భార్య ఆత్మహత్య

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్ 20:**

తెలంగాణలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్‌లో మిగతా 2లో..





# త్వరలో ఉద్యోగాల నోటిఫికేషన్

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్20:**

అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ధర్నా చౌక్‌లో విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. మిగతా 2లో..






# అక్షర యోధుడి అస్తమయం

(మొదటి పేజీ తరువాయి..)

అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాల కోసం ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో ఫోన్‌లో మాట్లాడి ఈ మేరకు సూచ నలు చేశారు. దీంతో ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, రాచకొండ పోలీస్ కమిషనర్‌లను సీఎస్ ఆదేశించారు.

# విపక్ష నేతగా రాహుల్

(మొదటి పేజీ తరువాయి..)

నిర్ణయాల గురించి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. సిడబ్ల్యూసీ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలపై, ఎన్నికల ఫలితాలపై చర్చిం చామన్నారు. సీబీఐ, ఈడీ సంస్థలతో కాంగ్రెస్ నేతలను బ్లాక్‌మెయిల్ చేశా రన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కిందిస్థా యి నుంచి పై స్థాయి వరకు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పని అయిపోయిందని చాలా మంది కామెంట్స్ చేశారని.. ఎగ్జిట్ పోల్స్‌పై పోరాటం చేశామని కేసీ వేణుగోపాల్ చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి ఎజెండాను పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించారని కేసీ విమర్శించారు. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషిని సీడబ్ల్యూసీ సమావేశంలో అభినందించామన్నారు. ఓట్లేసిన ప్రజలకు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ అబద్దాలు చెప్పారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సమావేశంలో కాంగ్రెస్ ధన్యవాదాలు తెలి పింది. రాహుల్ గాంధీ చేసిన రెండు యాత్రలు కాంగ్రెస్ గెలుపునకు కలిసి వచ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమతో కలిసి వచ్చిన కూటమి నేతలకు సైతం కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కాంగ్రెస్ ముందుంటుందని కేసీ వేణు గోపాల్ ఉద్ఘాటించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుక్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, తదితర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ ప్రతిపక్ష నేతను ఎన్నుకోవడంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో కేరళలోని వాయనాడ్ సీటును, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానాల్లో ఘన విజయం సాధించిన రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా ప్రతిపాదించారు. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్షనేతగా నాయకత్వం వహించడానికి రాహుల్ సరైన వ్యక్తి అన్నారు. ఎన్నికల ప్రచారం, గ్యారంటీలపై కూడా సమావేశంలో చర్చించామన్నారు. ఎన్నికల సమయంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేసినా, కాంగ్రెస్ నేతలను బెదిరించినా.. బీజేపీకి గట్టి పోటీ ఇచ్చామన్నారు. రాజ్యాంగం, ప్రజస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు యోధుల్లా పోరాడారని కేసీ వేణుగోపాల్ అన్నారు.

# నేడు మోదీ మూడోసారి

(మొదటి పేజీ తరువాయి..)

రాగా... మిత్రపక్షాలతో కలిపి ఎడ్డీయే 293 సీట్లతో మెజారిటీ సాధించింది. సొంతంగా మెజారిటీ లేని నేపథ్యంలో మంత్రిపదవులపై మిత్రుల డిమాండ్లను తీర్చడం బీజేపీకి కత్తిమీద సాములా మారింది.

శనివారం కూడా బీజేపీ సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా మిత్రపక్షాలతో సంప్రదింపులు కొనసాగించారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు (16 సీట్లు), జేడీయూ అధ్యక్షుడు నితీశ్ కుమార్ (12 సీట్లు), శివసేన అధ్యక్షుడు, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే (7 సీట్లు)లతో మంత్రి పదవులపై చర్చలు జరిపారు. పెద్దశాఖలైన హెూం, ఆర్థిక, రక్షణ, విదేశీ వ్యవహారాలతో పాటు సైద్ధాంతికంగా కీలకమైన విద్య, సాంస్కృతిక శాఖలను బీజేపీయే అట్టిపెట్టుకుంటుందని భావిస్తున్నారు. మొదటి విడతలో మిత్రపక్షాలకు ఐదు నుంచి ఎనిమిది మంత్రి పదవులు దక్కవచ్చని సమాచారం.

**టీడీపీకి ఒక కేబినెట్, ఒక సహాయమంత్రి..**

టీడీపీ నుంచి కింజారపు రామ్మోహన్ నాయుడుకు కేబినెట్ పదవి దక్కనుంది. పెమ్మసాని చంద్రశేఖర్‌కు సహాయమంత్రి పదవి లభిస్తుందని విశ్వసనీయవర్గాల సమాచారం. రెండు పార్టీలు టీడీపీ, జేడీయూలకు ఒక్కో కేబినెట్, ఒక్కో సహాయమంత్రి పదవులు ఇవ్వనున్నారు. జేడీయూ నుంచి లలన్ సింగ్, సంజయ్ ఝాలలో ఒకరు కేబినెట్ మంత్రిగా, రామ్‌నాథ్ ఠాకూర్ సహాయమంత్రిగా ఆదివారం మోదీతో పాటు ప్రమాణ స్వీకారం చేస్తారని సమాచారం. లోక్ జనశక్తి (రాంవిలాస్) నుంచి ఆ పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌కు కేబినెట్‌లో చోటు దక్కనుంది.

# నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడప నున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్ల డించారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆ ర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణా పరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రం లోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జ నార్ తెలిపారు. తెలంగాణలో రేపు ఉ.10:30గంటల నుంచి మ.1 గంట వరకు గ్రూప్-1 పరీక్ష జరుగుతుంది. ఉ.10 గంటల లోపు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. 4.03లక్షల మంది పరీక్ష రాయనున్నారు.

- నిమిషం ఆలస్యమైనా అనుమతించరు.
- కార్డు, హాల్ టికెట్, ఫొటో తప్పనిసరి.
- అభ్యర్థులు చెప్పులు ధరించి మాత్రమే రావాలి. బూట్లు ధరించకూడదు.
- ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం.
- బయోమెట్రిక్ వేలిముద్ర వేయాల్సి ఉండటంతో వేళ్లపై మెహెందీ/ఇతర ప్రింటెడ్ రంగులు ఉంచుకోరాదు.

# ఉబ్బసం రోగుల కోసం చేప ప్రసాదం పంపిణీ





(మొదటి పేజీ తరువాయి..)

కుమార్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మీడియాతో మా ట్లాడుతూ, 150 సంవత్సరాలుగా మృగశిరకార్తెను పురస్కరించుకుని బత్తిన కుటుంబీకులు ఉచితంగా, సేవాభావంతో లక్షలాది మందికి చేపప్రసాదం పంపిణీ చేస్తున్నారన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది అస్తమా రోగుల సౌకర్యార్థం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు.

**32 కౌంటర్ల ద్వారా చేపప్రసాదం...**

జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, వాటర్ బోర్డు, విద్యుత్, రెవెన్యూ, మత్స్యశాఖ, పోలీస్‌శాఖ, ట్రాఫిక్ శాఖ లతో పాటు పలు శాఖల అధికారులు చేపప్రసాద పంపిణీకోసం భారీ ఏర్పాట్లు చేశారని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లన్ని శాఖల అధికారులు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని, 32 కౌంటర్ల ద్వారా చేపప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా చేయగా, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు రోగులకు అల్పాహారం అందించాయి.

వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో దాదాపు 6 లక్షల మంచినీటి ప్యాకెట్లు ఉచితంగా అందించారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిసరాల్లో పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్ ఆధ్వర్యంలో అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశా రు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో దాదాపు 60వేల చేపపిల్లలను శనివారం రాత్రి వరకు విక్రయించినట్లు మత్స్యశాఖ అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకు చేపప్రసాదం పంపిణీ జరుగనుందని వెల్లడించారు.

**క్యూలైన్‌లో సొమ్మసిల్లి మృతి..**

చేపమందు కోసం హైదరాబాద్ వచ్చిన నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామానికి చెందిన మామిడి గొల్ల రాజన్న (65) తొక్కిస లాటలో మృతి చెందాడు. శనివారం ఉదయం క్యూలైన్‌లో వేచి ఉన్నప్పుడు, ఒకేసారి జనాన్ని పంపించడంతో తోపులాట జరిగి రాజన్న కిందపడిపోయాడు. అంబులెన్స్‌లో అతన్ని ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్8:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇదిలావుంటే పార్టీ మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలను సిఎం రేవంత్ అభినందించారు. ఇదిలావుంటే తెలంగాణలో నామినేటెడ పోస్టుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్సి కూడా పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరు అయ్యారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

# రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

- పత్రికా రంగంలో రామోజీ సేవలు అమోఘం
- నివాళి అర్పించిన మాజీ సిఎం కెసిఆర్
- భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన కెటిఆర్ తదితరులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్8:**

ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87 మృతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా రామోజీ మృతి పట్ల సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రామోజీ గారి మరణం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని ఆయన నిజమైన దార్శనికుడని అభివర్ణించారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఎన్నో అసమానతలు ఉన్నప్పటికీ గొప్ప విజయాన్ని ఎలా సాధించవచ్చో ఆయన జీవితం, ప్రయాణం చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ క్రమంలో తెలుగు మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. గత దశాబ్దంలో నేను చాలాసార్లు సంభాషించే అవకాశాన్ని పొందానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రామోజీ రావు పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు పత్రికా రంగంతో పాటు తెలుగు ప్రసార మాధ్యమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పుకు రామోజీ రావు బీజం వేశారు. ఈనాడు పత్రిక స్థాపించిన తర్వాత, ఈటీవీ ద్వారా ఎల్టానిక్ మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రొఫెషనిలజంతో, విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీ రావు గుర్తుగా నిలిచిపోతారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునేవారు. తెలుగు ప్రజలు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల గురించి గొప్పగా మాట్లాడేవారు. ఎన్నో సందర్భాల్లో ఇదే ఫిలిం సిటీలో వారిని కలుసుకునే అవకాశం తనకు లభించింది. మొబైల్ ఎన్‌సైక్లోపీడియా లాగా అన్ని విషయాలు చెప్పేవారు. రామోజీ మృతి తెలుగు పత్రికా రంగానికే కాకుండా ప్రపంచంలోని తెలుగు వారందరికీ తీరని లోటు అని పేర్కొన్నారు. యూనివర్సల్ స్టూడియో స్థాయిలో రామోజీ ఫిలిం సిటీని నిర్మించాలన్న విజన్ రామోజీ రావుకే ఉండే. ఆయన ఆలోచనలు, జ్ఞాపకాలు తప్పకుండా భవిష్యత్‌లో అందరికీ స్ఫూర్తిని ఇస్తాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఎప్పటికీ తెలుగు జాతి ఆయనను గుర్తు పెట్టుకుంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకులు రామోజీ రావు మృతి చాలా బాధాకరం అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇదీ సంగతి, నమ్మలేని నిజాలు, ఇది కథ కాదు, ఫాంటమ్ లాంటి విలక్షణీయ ఫీచర్స్‌తో ఈనాడు పత్రికను రామోజీ రావు నడిపిన తీరు అమోఘం. పత్రికలను చదివే అలవాటు ఈనాడు నుండే వచ్చింది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# బయటపడుతున్న ధరణి అక్రమాలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్8:**

ధరణి పోర్టల్ చుట్టూ వివాదాలు సద్దు మణగలేదు. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన చేతివాటాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రభుత్వ భూములను కింది స్థాయిలో అధికారులు కూడా అమ్మేసుకున్నారు. గ్రామాల్లో ధరణితో తాము నష్టపోతున్నామంటూ ఆందోళనల చెందుతున్న వారి సంక్య పెరుగుతున్నాయి.ధరణితో కెసిఆర్, ఆయన అనుచరులు భూములను కాజేసిన వ్యవహారం మెల్లగా బయట పడుతోంది. తాజాగా రాంగారెడ్డి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను కాజేసిన తీరు ఆవ్చర్యం కలిగిస్తోంది. అయితే ధరణి మొదలు పెట్టినప్పటి నుంచే వివాదాలు, రైతుల ఆత్మహత్యల బెదిరింపులు, పంచాయితీలు, కొట్లాటలు నడిచాయి. అక్రమాలను పట్టించుకోని కెసిఆర్.. ధరణిపై విమర్శలు చేసే వారిని బంగాళాఖాతంలో విసిరేయాలని కెసిఆర్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆయన ఎన్నికల ప్రచారం అంతా ఇలాగే సాగింది. మొత్తంగా ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలను రేపింది. కాంగ్రెస్ అధికారం చేపట్టాక కోదండరెడ్డి అధ్యక్షతన కమిటీ వేసింది. కమిటీ దీనిపై లోతుగా అధ్యయనం చేస్తోంది.

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురుకాల్పులు

- ఏడుగురు మావోయిస్టుల హతం

**నేటి ఫోకస్ న్యూస్, రాయపూర్-జూన్8:**

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోమారు తుపాకుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్ పూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గోబెల్ అటవీ ప్రాంతంలో శనివారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పక్కా సమాచారంతో కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు... మావోయిస్టులు ఎదరుపడ్డారు. దీంతో రెండు వర్గాలు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఎన్ కౌంటర్‌లో.. ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతిచెందినవారు నారాయణ్ పుర్, దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లా వాసులుగా పోలీసులు అధికారులు గుర్తించారు. సంఘటనాస్థలం నుంచి భారీగా ఆయుధ సమాగ్రి, తుపాకులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్ కౌంటర్ కొనసాగుతోందని నారాయణపూర్ పోలీస్ సూపరింటెండెంట్ ప్రభాత్ కుమార్ చెప్పారు. శుక్రవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ డీఆర్‌జీకి చెందిన ముగ్గురు జవాన్లను గాయపడ్డారు. వారిని ఈస్ట్ బస్తర్ డివిజన్ పరిధిలోని గోబెల్ ప్రాంతం నుంచి విమానంలో ఆస్పత్రికి తరలించారు. మే 25న బీజాపూర్‌లోని జప్పెమార్క, కమ్‌కనార్ అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఇద్దరు నక్సలైట్లు హతమయ్యారు. అనంతరం, జూన్ 2న నారాయణ పూర్ జిల్లాలోని దుర్మి గ్రామంలో నక్సలైట్లు మొబైల్ టవర్‌కు నిప్పు పెట్టారు.

# నిరుద్యోగ యువత ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు. గ్రూప్-2లో 2 వేల పోస్టులు, గ్రూప్ -3లో 3 వేల పోస్టులకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్-2, 3 రాతపరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయాలన్నారు. ఇక జీవో 46ను రద్దు చేయాలన్నారు. ధర్నాకు హాజరైన అభ్యర్థులు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి డిమాండ్లను నెరవేరుస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు బల్మూర్ వెంకట్, చింతపండు నవీన్ కుమార్ ఇద్దరు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఎన్నో హామీలిచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీలు అయ్యాక నిరుద్యోగుల బాధలను పట్టించుకోవడం లేదని వాపోయారు. నిరుద్యోగుల సమస్యలపై వారిద్దరూ స్పందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వంత పాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ రాలేదన్నారు.

# త్వరలో ఉద్యోగాల నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యోగాల ఖాళీలను గుర్తించి అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ ఎమ్మెల్యే భార్య ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి..)

అల్వాల్‌లోని పంచశీల కాలనీలోని ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూపాదేవి గురువారం రాత్రి అల్వాల్‌లోని పంచశీల కాలనీలోని ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. ఇక, ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రూపాదేవి మృతదేహాన్ని కొంపల్లిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు పోలీసులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రూపాదేవి వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఇద్దరు పిల్లలు. అయితే, రూపాదేవి రెండు రోజుల నుంచి స్కూలుకు వెళ్లలేదు. మరోవైపు.. ఎమ్మెల్యే మేడిపల్లి ఉదయమే నియోజకవర్గానికి వెళ్లారు. సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు. ఈ సమయంలోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నారు.

# ఐదేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్ 20:**

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికే 'మహిళా శక్తి'కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే.. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందిస్తామన్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలు, ప్రజల అవసరాలు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు.

ఇందుకు అనుగుణంగా మహిళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడళ్లను అధికారులు గుర్తించాలని సూచించారు. మహిళా సంఘాలను డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళల ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని.. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయుతనందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. గురువారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో మహిళా శక్తి రాష్ట్రస్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై డీఆర్‌డీవోలు, అదనపు డీఆర్‌డీవోలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. పీఆర్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులే 'మహిళా శక్తి'కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించిన అధికారులను అభినందించారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ అందించేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. పీఆర్‌ఆర్‌డీ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, టీజీఐఆర్డీ సీఈవో కాత్యాయిని, స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఈఎస్‌డీ కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రుణమాఫీకి పరిమితులు?

(మొదటి పేజీ తరువాయి..)

మినహాయించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఆదాయ పన్ను చెల్లించే ప్రతీ ఒక్కరినీ కాకుండా.. అధిక ఆదాయమున్న వారిని మాత్రమే మినహాయిస్తారని అంటున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ అందరినీ కాకుండా.. అటెండర్లు వంటి చిన్నస్థాయి ఉద్యోగులకు రైతు రుణమాఫీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నారని వివరిస్తున్నాయి. ఇలాంటి వారికి రుణమాఫీని మినహాయిస్తే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం పెద్దగా ఉండదని ప్రభుత్వం భావిస్తున్నట్టు చెప్తున్నాయి. ఇక రుణమాఫీకి కటాఫ్ తేదీని కూడా మంత్రివర్గ సమావేశంలోనే ఖరారు చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తేదీ, లేదా సోనియాగాంధీ పుట్టినరోజును ప్రామాణికంగా తీసుకునే ప్రతిపాదన ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ రెండు తేదీల్లో ఏదో ఒకదాన్ని ఫైనల్ చేసే అవకాశం ఉందని అంటున్నారు.

**భూసీలింగ్ ఏదైనా వర్తింపజేస్తారా?**

ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రుణమాఫీ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం గడువులోగా రుణమాఫీ చేసేందుకు సన్నాహాలు చేయాలని వ్యవసాయ, ఆర్థికశాఖ అధికారులను ఆదేశించారు కూడా. రుణమాఫీకి ఎన్ని నిధులు అవసరం? అందుకు తగ్గట్టుగా నిధుల సమీకరణకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు, అందుబాటులో ఉన్న వనరులేమిటన్న దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గతంలో జరిగిన రుణమాఫీ అమలు తీరును పరిశీలించటంతో పాటు ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలకు అనుసరించిన పద్ధతులపై అధికారులు అధ్యయనం చేశారు. ఆ పథకాల ప్రయోజనాలు, అనుసరించిన విధివిధానాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలించారు. రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయశాఖల అధికారులు ముంబై వెళ్లి మహారాష్ట్ర రుణమాఫీని అధ్యయనం చేసి వచ్చారు. ఏం చేసినా అసలైన రైతులకు మేలు జరిగేలా, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతీ రైతుకు ప్రయోజనం కలిగించేలా విధివిధానాలు ఉంటాయని అధికారులు చెప్తున్నారు. అయితే ధనిక రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేసే అవకాశం ఉండదన్న చర్చ కూడా జరుగుతోంది. కానీ కొన్ని నిబంధనలను కఠినంగా అమలు చేసే ప్రతిపాదన ఉందని అధికార వర్గాలు చెప్తున్నాయి. రైతు భరోసాను ఐదు లేదా పదెకరాలకు పరిమితం చేసే ఆలోచన ఉన్నట్లు ప్రచారం జరిగింది. అలాగే రుణమాఫీకి కూడా అలాంటి పరిమితి విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఇంకా తర్జనభర్జన..**

రైతు రుణమాఫీ కోసం వడ్డీతో కలిపి దాదాపు రూ.35 వేల కోట్లు కావాలని అధికారులు అంచనా వేశారు. కటాఫ్ తేదీ, షరతులను బట్టి ఆర్థికభారం తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. అయితే ఆర్థికభారం తగ్గించుకునేందుకు ఎక్కువ షరతులు విధిస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందా? అన్న సంశయం ప్రభుత్వంలో వ్యక్తమవుతున్నట్టు చెప్తున్నారు. ఉద్యోగులను మినహాయిస్తే వారి నుంచి వ్యతిరేకత వస్తుందేమోనన్న చర్చ జరుగుతోంది. అలాగే ఐదు లేదా పదెకరాలకే పరిమితి విధిస్తే.. మిగతా రైతుల నుంచి వ్యతిరేకత రావొచ్చని అంటున్నారు.

షరతులు పెడితే ఆర్థికంగా పెద్ద మొత్తంలో మిగులు ఉండాలని.. అలాకాకుండా మిగిలేది తక్కువే ఉంటే షరతులు ఎక్కువగా పెట్టకపోవడమే మంచిదన్న అభిప్రాయం కూడా నెలకొంది. ఈ క్రమంలో 'మినహాయింపుల'పై ప్రభుత్వం తర్జనభర్జన పడుతూనే ఉంది. మరోవైపు ఒకేసారి పెద్ద మొత్తంలో సొమ్మును సమకూర్చడం సాధ్యంకానందున.. విడతల వారీగా రుణమాఫీ జేసే ఆలోచన ఉన్నట్లు సమాచారం.

# సింగరేణిని బొందపెట్టింది బీఆర్ఎస్సే..

(మొదటి పేజీ తరువాయి..)

2031 వరకు బొగ్గు ఉత్పత్తి జరగాలంటే కొత్తగా గనులు సాధించాల్సి ఉందని తెలిపారు.

**అనుచరులకు దక్కేలా...**

2021లో గనుల వేలంలో పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుంటే... వారం రోజుల్లోనే సంస్థ గనులు తీసుకోవద్దని నాటి సీఎం కేసీఆర్ నిర్ణయించారని భట్టి చెప్పారు. ఆయన అనుచర పారిశ్రామిక వేత్తలకు గనులు దక్కేలా కుట్ర చేశారని, అందులోభాగంగానే లిక్కర్ స్కామ్‌లో ఉన్న అరబిందో గ్రూపునకు చెందిన అరో మైనింగ్ కంపెనీకి కోయగూడెం బ్లాక్, ప్రతిమ గ్రూప్ కంపెనీకి చెందిన అవంతిక కాంట్రాక్టర్‌కు సత్తుపల్లి బ్లాక్ దక్కిందని చెప్పారు. తెలంగాణలో వదిలేసి ఒడిశాలో జరిగిన గనుల వేలంలో మాత్రం సింగరేణి పాల్గొనడం వెనుక బీఆర్ఎస్ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు.

తాము అధికారంలోకి రాగానే కేంద్ర మంత్రిని కలిసి వేలం వేయకుండా బొగ్గు గనులు సింగరేణికి ఇవ్వాలని కోరామని, అదీగాక ఇప్పుడు ఆ శాఖ కిషన్‌రెడ్డికి దక్కినందున రాష్ట్ర ప్రయోజనాల కోసం చొరవ తీసుకోవాలని కోరారు. వేలం లేకుండానే రాష్ట్రంలోని బొగ్గు గనులు సింగరేణికి కేటాయించాలని, దేశవ్యాప్తంగా బొగ్గు గనుల వేలం ప్రక్రియ శుక్రవారం హైదరాబాద్‌లో జరగనున్నందున రాష్ట్ర ప్రభుత్వం నిరసిస్తోందని తెలిపారు. సింగరేణిపై కేటీఆర్, హరీశ్‌రావు చర్చకు వస్తే అన్ని ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని భట్టి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కూడిన అఖిలపక్షంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో త్వరలో ప్రధానమంత్రి మోదీని కలుస్తామని పేర్కొన్నారు.

**సింగరేణికే కేటాయించాలి: తుమ్మల**

వేలం లేకుండా సింగరేణి సంస్థకే గనులు కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు వందేళ్లకు పైగా చరిత్ర ఉందని, బొగ్గు వెలికితీతలో ఈ సంస్థకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. 2016లో ఒడిశాలోని నైనీలో ఎలాంటి వేలం లేకుండా సింగరేణికి గనులు కేటాయించినందున ఇక్కడ కూడా అలాగే చేయాలన్నారు. తద్వారా తెలంగాణ ప్రజల ఆస్తి సింగరేణిని కాపాడేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి, రాందాస్‌నాయక్, కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.





## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు

# అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన బత్తుల లక్ష్మారెడ్డి






**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 20:**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ లను ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల శారీరక ఎదుగుదలకు సంబంధించి డీ వార్మింగ్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య ను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలకు, ఆసుపత్రులకు ప్రజలే ఓనర్లరన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, విద్య, వైద్యానికి కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వేశారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 95 లక్షల ఆల్బెండజోల్ టాబ్లెట్లను విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అంగన్వాడి సెంటర్ లలో 1వ సంవత్సరం నుండి 19వ సంవత్సరాల వయస్సు గల పిల్లలకు టాబ్లెట్లను అందిస్తున్నామన్నారు. నేటి నుండి జూన్ 27 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.








# ఏపీ అంటే.. అమరావతి, పోలవరం





- ఈ రెండో రాష్ట్రానికి జీవనాడి
- అమరావతి నిర్మాణం కోసం ఇక ప్రత్యేక శ్రద్ధ
- రైతుల త్యాగం మరువలేనిదని వెల్లడి
- అమరావతిలో పర్యటించిన సీఎం చంద్రబాబు



**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-జూన్20:** ఏపీ అంటే అమరావతి, పోలవరం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ రెండూ జీవనాడి అని అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు మాట్లాడారు అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళన చేశారు. ఈ సంఖ్య కలిపితే వైకాపాకు వచ్చిన సీట్లకు సరిపోలుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని పూర్తవుతుందనే నమ్మకంతో పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు. ఏపీ అంటే అమరావతి, పోలవరం. ఎవరూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ రాజధాని నిర్మాణం చేపట్టామని అన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. పోలవరాన్ని వైకాపా ప్రభుత్వం గోదారిలో కలిపేసింది. రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారింది.

ఇటీవల ఎన్నికల్లో కూటమికి చరిత్రలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని విజయం ప్రజలు కట్టబెట్టారు. వైకాపా 11 సీట్లకే పరిమితమైంది. రాజకీయాలకు పనికి రాని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో గత అయిదేళ్లు ప్రత్యక్షంగా చూశాం. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. కేంద్ర నిధులతో పోలవరం కట్టి, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజావేదికను కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. పవిత్ర జలాలు, మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడింది. పవిత్రమట్టి చూసిన తర్వాత అదే అనిపించింది. కొన్ని అల్లరిమూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను కూడా ధ్వంసం చేశాయి. అమరావతి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అలాగే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ నిలిచిపోయాయి. ఎలాంటి మార్పు చేయలేదు. పూర్తి కావాల్సిన ఎన్నో పనులు నిలిపివేశారు. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. రాజధాని పూర్తయి ఉంటే (చిత్రాన్ని చూపించారు) ఈ పాటికి ఇలా ఉండేది. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ప్రాంతాల్లో 11 కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడే స్పష్టమైన విధానం ప్రకటించామని అన్నారు. శివరామకృష్ణ కమిటీ చెప్పినట్లుగా సెంట్రల్‌లో అమరావతిని ఏర్పాటు చేశాం. అయినా రాజధానిపైన బురదజల్లే ప్రయత్నం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దెబ్బతీయాలని చూశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని ఆరోపించారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియంను తరిమేశారు. ఇక్కడి రైతులు స్వచ్ఛందంగా భూములిస్తే వారిపై ఎన్నో అపవాదులు వేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. అయిదేళ్ల తర్వాత మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఇలాంటి వ్యక్తులకు ఓటేసిన వారు ఆలోచించుకోవాలి. అమరావతి, పోలవరం మాకేం సంబంధం అనుకోవద్దు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నదే తమ సంకల్పమని అన్నారు. కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలి. 70-80 దేశాల్లో తెలుగు ప్రజలు అమరావతిని నాశనం చేయడంపై నిరసన తెలిపారు. రౌడీయిజం రాజకీయాల్లో లేకుండా



చేస్తాం. అలాంటి వారిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రుషులు తపస్సులు చేసిన ప్రాంతం రుషికొండను నాశనం చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. లెక్కలు చూపించి.. చూపించకుండా ఎన్నో చోట్ల అప్పులు తీసుకొచ్చారు. హిరోషిమా, నాగసాకిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజావేదికను జగన్ విధ్వంసానికి గుర్తుగా అలాగే ఉంచుతాం.గత సీఎంలు చేతనైతే అభివృద్ధి చేశారు. లేకుంటే ఊరుకున్నారు. జగన్ అలా చేయలేదని చంద్రబాబు తీవ్ర స్థాయిలో గత వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు.



## ఘనంగా కాంగ్రెస్ నాయకుల పుట్టిన రోజు వేడుకలు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 20:** మిర్యాలగూడ పట్టణంలోని ఎం.పీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా బంధువు శ్రీ కుందూరు జానారెడ్డి మరియు ఇరిగేషన్ పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పొదిల శ్రీనివాస్ ల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి మరియు డి.సి.సి అధ్యక్షులు శ్రీ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల దినోత్సవం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 20:** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పదవ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ దమయంతి హాజరయ్యారు. 10 వ. అంగన్వాడి కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని సిడిపిఓ గురువారం మాట్లాడుతూ.... చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుదలకు ఉండాలంటే నులిపురుగుల మందులు తప్పకుండా వాడాలన్నారు. పిల్లలు శారీరకంగా ఎదుగుదలతో ఎంతో ఉత్సాహంగా ఉంటారన్నారు. నులి పురుగులు మందులు ప్రతి ఒక్కరు పిల్లలకు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ ప్రదీప్, హబ్ వెంకటమ్మ, అంగన్వాడి టీచర్ సంధ్య, ఆశ వర్కర్ బాలమణి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించడంలో విద్యాశాఖ పూర్తి నిర్లక్ష్యం..

- అంబేద్కర్ చౌరస్తాలో నిరసన
- బీ.సీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 20 :** మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దందా విచ్చలవిడిగా నడుస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవటాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో బీ.సీ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కళ్ళకి గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీ.సీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు మరియు పుస్తకాలు, యూనిఫామ్స్, టై, బెల్ట్ ల పేరిట వ్యాపారం కొనసాగిస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అన్ని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. విద్యాశాఖ నిర్లక్ష్యానికి పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యని విచ్చలవిడిగా వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తానికి సిద్ధమై ఉన్నామని ఆయన హెచ్చరించారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఎలాంటి నియమ నిబంధనలు ఉన్నాయో ఒక్కసారి విద్యాశాఖ అధికారులు గుర్తుచేసుకొని పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలలో న్యాయమైన విద్యని అందించే విధంగా చర్యలు తీసుకోకపోతే ప్రతి పాఠశాల ఎదుట మరియు విద్యాశాఖ కార్యాలయం ఎదుట బీ.సీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్లపాడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, జానీ, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరమ్మ జన్మదిన వేడుకలు





- మిర్యాలగూడ టిడిపి నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 20:** జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకరేశ్వర్లు కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనేశ్వరి ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో ఎంతో మంది పేద విద్యార్థుల కు చేయూత ఇస్తున్నారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజ్మెంట్ గానే కాకుండ మన నాయకున్ని అక్రమ అరెస్ట్ ను ప్రతి గడప కు తీసుకుని పార్టీ విజయానికి కృషి చేశారు అన్నారు. పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న టి.ఎన్.టి.యు.సీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంత రాములు, రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, రాష్ట్ర బీ.సీ సెల్ అధ్యక్షులు దాసరాజు జయరాజు, పార్లమెంట్ బీ.సీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్, పోట్ల శంకర్ రావు, సజ్జల వెంకట్ రెడ్డి, అనుముల సైదులు, నుసుమ్ నగేష్, తెలుగు యువత ఇండ్ల గణేష్, కన్నీకంటి శ్రీనివాస్, శోభనద్రి పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీ అవినీతి జలగలు

- తై బజార్ పేరిట దోపిడీకి పాల్పడుతున్న ప్రజా ప్రతినిధులు
- ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలి
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి మున్సిపాలిటీలో అవినీతి జలగల ఆగడాలను అరికట్టాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లకు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మునిసిపాలిటీలో గత కొంతకాలంగా కొందరు ప్రజా ప్రతినిధులు అధికారులతో కుమ్మక్కై తక్కువ ధరకే వేలంలో కాంట్రాక్టు దక్కించుకొని చిరు వ్యాపారులపై అధిక మొత్తంలో వసూలు చేస్తూ మునిసిపాలిటీకి ఆదాయం రాకుండా దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి తై బజార్ వేలాన్ని రద్దు చేసి చిరు వ్యాపారులకు తగిన న్యాయం చేశారని కొనియాడారు. మహబూబ్నగర్ మున్సిపాలిటీని అనుసరించి వనపర్తి లో కూడా ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లు వెంటనే తై బజార్ వ్యవస్థను రద్దుచేసి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై జాగ్రత్త: ఎస్ఐ శివకుమార్

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:** నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ బ్యాంకు డిపాజిట్ ఖాతాల గురించి తెలుసుకోవడంతోపాటు ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్సై శివకుమార్ అన్నారు. గురువారం మోజర్ల గ్రామంలో నిర్వహించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నేరాలపై అవగాహన కల్పించారు. వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టు డైరెక్టర్ ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ అశోక్ కుమార్‌లు పాల్గొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతాల వివరాలు అడుగుతే ఇవ్వవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపీడీవో సద్గుణ, ఎంఏఓ సైదులు యాదవ్, ఐఈ కృష్ణ, జయ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ నాయక్, వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్ అంబికా ట్రైనర్స్ విజయ్ కుమార్ శశికళ తదితరులు పాల్గొన్నారు.





## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్లాస్టిక్ ఫ్రీజోన్ కార్యక్రమం..

- ప్లాస్టిక్‌ను నిషేధించి.. పేపర్ వస్తువులను వాడదాం..
- ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 20:** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో రానున్న రోజుల్లో పూర్తిగా ప్లాస్టిక్ వాడకండి నియంత్రించి పేపర్‌నే వాడకంలోకి ఉపయోగించాలని మన్ననూర్ గ్రామ ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు అన్నారు. గురువారం అమ్రాబాద్ మండలం మన్ననూరు అటవీశాఖ కార్యాలయం ముందు ప్లాస్టిక్ ఫ్రిజోన్ అనే కార్యక్రమాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పర్యావరణం బాగుండాలంటే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాలను పూర్తిగా నియంత్రించినప్పుడే పర్యావరణం సమతుల్యత బాగుంటుందన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పూర్తిగా ప్లాస్టిక్లు నిషేధించి ప్రతి ఒక్కరు పేపర్ వాడకాలని ఉపయోగించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ సి ట్రైనర్ సుశాంత్, డిఆర్ఓ రవికుమార్, ఫారెస్ట్ అధికారులు బాబాలి, శ్రీకాంత్ లతో పాటు ఫారెస్ట్ సిబ్బంది, ట్రైలర్ రాకర్స్, గ్రామస్తులు దాసరి వెంకటేష్, రవికుమార్, బొంత కర్ణయ్యలు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి పోకస్ న్యూస్:** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభిని బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో రాష్ట్ర కోశాధికారి జ్యోతి రమణ మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన జిల్లా కార్యదర్శులు పద్మ సూగూరు లక్ష్మి లు కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పిలుపు మేరకు జిల్లాలోని ఆశా వర్కర్ల జీతాలు పెంచాలని వినతి పత్రం అందజేశారు.




## లక్కీడ్రాలో బంగారం గెలుచుకున్న పోచంపల్లి రైతు

**ఫోకస్ న్యూస్, పెద్దవంగర-జూన్ 20:** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన బంగార్ రెడ్డి అనే రైతును అదృష్టం వరించింది. మన గ్రోమోర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన లక్కీ డ్రాలో ఆయన రెండు గ్రాముల బంగారాన్ని గెలుచుకున్నారు. బంగార్ రెడ్డి గత ఏడాది నుండి మన గ్రోమోర్ ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కొనుగోలుదారుల వద్ద ఉన్న కూపన్ల నంబర్లను లక్కీ డ్రా తీయగా, బంగార్ రెడ్డి రెండు గ్రాముల బంగారం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయనను మన గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు సన్మానం చేశారు. అనంతరం రెండు గ్రాముల బంగారాన్ని లక్కీ డిప్ విజేత రైతు బంగార్ రెడ్డికి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ మంచిల్ల సురేష్,కొండ శివకోటి రెడ్డి, కంట్రోలర్ పూర్ణ చందర్, డోనాల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌కు బిజెపి నాయకుల ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లాకు నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభి ని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో బిజెపి నాయకులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్న ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, నెలలోపే రేషన్ కార్డులు జారీ చేస్తామని ఇవ్వకపోగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట బస్సుల సంఖ్యను తగ్గించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు మరుగుదొడ్లు, మూత్రశాలను ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని బస్టాండ్ ప్రాంగణంలో అద్దె షాపుల్లో అక్రమాలను నివారించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాసెట్టి శ్రీనివాసులు సీతారాములు అశ్విని రాధా జ్యోతి పద్మ లక్ష్మీ రాజేంద్ర సాగర్ రాజశేఖర్ గౌడ్ రవి శివ గోవిందు తదితరులు పాల్గొన్నారు.





# పుష్ప రిలీజ్ రోజే చావా విడుదల

## రెండింట్లోనూ రష్మికే హీరోయిన్

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,** నేషనల్ క్రష్ రష్మిక మందన్న కలిసి నటిస్తున్న సినిమా 'పుష్ప-2 ది రూల్'. సుకుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కాలవాల్సి ఉండగా, షూటింగ్ ఆలస్యంతో డిసెంబర్ 6కు మార్చారు. అయితే, రష్మిక మాత్రం ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఎందుకు అంటే. 'ఛావా' కూడా అదేరోజు.. రిలీజ్ కాబోతోంది. పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయిపోయింది రష్మిక. దీంతో ఆమె ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమా తర్వాత వరుస అవాకాశాలతో దూసుకుపోతోంది. పుష్ప తర్వాత మరో భారీ హిట్ సినిమా 'యానిమల్'. దీంతో రష్మికకు బాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోయింది. వరుస ప్రాజెక్ట్ లతో బిజీ బిజీగా ఉంది. విక్కీ కౌశల్ తో ఆమె నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజి జీవిత కథ ఆధారంగా ఈసినిమా తెరకెక్కుతోంది. అయితే, ఆ సినిమా కూడా డిసెంబర్ 6నే రిలీజ్ అవుతుందట. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని, ఏదో ఒక సినిమాపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారట రష్మిక. రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి. 'పుష్ప' ఇప్పటికే బాలీవుడ్ ని షేక్ చేయడం, ఛత్రపతి శివాజీ లాంటి పవర్ ఫుల్ కథ కావడంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి ప్రేక్షకుల్లో. రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని అనుకుంటున్నారట. అయితే బీ టౌన్ లో వినిపిస్తున్న మరో వార్త ఏంటంటే? 'ఛావా' సినిమాని పోస్ట్ పోన్ చేసే యోచనలో ఉన్నారట మేకర్స్. పుష్ప - 2' సినిమా నుంచి రిలీజైన రెండు పాటలు, అల్లు అర్జున్ లుక్ అన్నీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ అయితే ఫిదా అయిపోయారు. దీంతో ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేశారు చాలా మంది. అయితే, ఇప్పుడు దాన్ని పోస్ట్ పోన్ చేస్తూ ప్రకటించారు. దానికి కారణం కూడా చెప్పింది మైత్రీ మూవీ మేకర్స్. సినిమా షూటింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పోస్ట్ ప్రొడక్షన్‌కి కూడా టైం పడుతుందని, క్వాలిటీ సినిమాని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే సినిమా పోస్ట్ పోన్ చేసినట్లు చెప్పింది. సుకుమా ర్ దర్శకత్వం వహించిన 'పుష్ప' బాక్సాఆఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అటు నార్త్ లో కూడా ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.



# లక్కీ భాస్కర్‌తో వస్తున్న దుల్కర్..

**విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ** నటుడిగా జాతీయ స్థాయిలో చక్కని గుర్తింపు సొంతం చేసుకున్నారు దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' లాంటి చిత్రాలతో విజయాలను అందుకున్నారు. ఆయన తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో బ్యాంక్ క్యాషియర్‌గా మును పెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపించనున్నారు. ఈ చిత్రం నుంచి 'కోపాలు చాలండి శ్రీమతి గారు...కొంచెం కూల్ అవ్వండి మేడం గారు' అంటూ సాగే గీతాన్ని యూనిట్ బుధవారం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ గీతాన్ని విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు ఆలపించారు. శ్రీమణి సాహిత్యం ఈ గీతానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నిమిష్ రవి, ఎడిటర్:నవీన్ నూలి.





# క్లీంకార రాకతో జీవితాలు పరిపూర్ణం

## ఉపాసన ఎమోషన్ వీడియో



రామ్ చరణ్, ఉపాసనల గారాలపట్టి క్లీంకార మొదటి పుట్టినరోజు ఈరోజు సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు వెల్లువెతుతున్నాయి. ఉపాసన ప్రసవించి ఏడాది అయింది. ఈ విషయాన్ని చెబుతూ తన కుమార్తెకు విషెస్ చెబుతూ ఉపాసన ఓ ఎమోషనల్ వీడియో షేర్ చేశారు. 'నా ప్రియమైన క్లీంకారకు పుట్టినరోజు శుభాకాం క్షలు. నీ రాకతో మా జీవితాలు పరిపూర్ణమయ్యాయి. మా జీవితాల్లో ఆనందం నింపినందుకు ధన్యవాదాలు' అంటూ ఇన్ స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేశారు. ఈ వీడియోను ఇప్పటికీ లెక్కలేనన్నిసార్లు చూసినట్లు ఉపాసన ఆ వీడియోలో చరణ్, ఉపాసనతో పాటు ఇరు కుటుంబాల వారు క్లీంకార పుట్టినప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు. గతే డాది ఉపాసన పుట్టినరోజు నాడు చరణ్ ఈ వీడియోను షేర్ చేశారు. ఇప్పుడు దాన్నే మరోసారి ఆమె అభిమా నులతో పంచుకున్నారు. క్లీంకార డెలివరీ టైమ్ నుంచి తమ కుటుంబంలో ఎలాంటి సందడి వాతావరణం నెలకొందో అన్న విషయాలను ఈ వీడియోలో చూపించారు. ఇక క్లీంకారకు మెగా అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'లిటిల్ వండర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు' అని కాజల్ కామెంట్ పెట్టగా.. 'హ్యాపీ బర్త్‌డే లిటిల్ స్టార్' అని కియారా అద్వాణీ, రకుల్ ప్రీత్ సింగ్ రిప్లై పెట్టారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# దీపికకు ప్రభాస్ చేయూత..



'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగెస్ట్ సాంగ్ అఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్ లో వుంది. ఈ మల్టీలింగ్వల్, మైథాలజీ -ఇన్స్ స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముంబైలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ లో కల్కి టీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. కాగా కల్కిలో దీపిక గర్భవతిగా కనిపించింది. విశేషమేమి టంటే.. ఇప్పుడు నిజ జీవితంలోనూ దీపికా పదుకోణె గర్భంతో ఉంది. ముంబై'కల్కి 2898 ఏడీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ దీపికా హాజరైంది. అయితే నిండు గర్భంతో ఉన్న ఆమె స్టేజి మీద నుంచి కిందకు దిగుతున్న సమయంలో ప్రభాస్ చెయ్యి అందించి సహాయం చేశారు. అదే సమయంలో అక్కడ ఉన్న అమితాబ్ బచ్చన్ సరదాగా ప్రభాస్, దీపికను సరదాగ ఆట పట్టించారు.

# కల్కి ఓ అద్భుత సినిమా..

## ప్రీ రిలీజ్ వేడుకల్లో ప్రముఖుల ఆనందం..




**కథే కాదు... ఆ ప్రపంచానికి** సంబంధించిన విజువల్స్ మొదలుకొని ప్రతి అంశాన్నీ ఊహించుకుని భవిష్యత్తుతో ముడిపడిన ఓ అద్భుతమైన సినిమాని తెరకెక్కించాడు నాగ్ అశ్విన్. ఇందులో నేనొక భాగం కావడం నాకెంతో గర్వకారణం అన్నారు ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్. ఆయన ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. ప్రభాస్ కథానాయకుడు. అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ 'ఈ సినిమా ఓ కొత్త ప్రపంచం. నాకు ఎప్పటికీ మరిచిపోలేని అనుభవాన్నిచ్చింది. నాగ్ అశ్విన్ ఈ కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఏం తాగితే ఇలాంటి ఆలోచనలు వస్తాయా అనిపించింది. నిర్మాత అశ్వనీదత్ లాంటి నిర్మాతని ఇదివరకు నేనెప్పుడూ కలవలేదు. ఆయన వ్యక్తిత్వం ఎంతో గొప్పది' అన్నారు. దీపికా పదుకొణె కథానాయి క. కమల్ హాసన్ ప్రతినాయకుడిగా నటించారు. వైజ యంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి ముంబయిలో చిత్రబృందం విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించింది. ఈ సందర్భంగా యువ కథానాయకుడు రానా దగ్గుబాటి అడిగిన పలు ప్రశ్నలకు చిత్రబృందం సమాధానమిచ్చింది. వేడుకలో తొలి టికెట్‌ని అమితాబ్ బచ్చన్ కొని కమల్‌హాసన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడుతూ 'ఇలా తొలి ఆట తొలి టికెట్‌ని పొందే అవకాశం 'షోలే' సినిమాకి దక్కుంటే బాగుండేది. కొన్ని వారాలపాటు ఆ సినిమా టికెట్ కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. అప్పట్లో ఆ సినిమాని చూసిన అభిమానులకంటే ఎక్కువగా ఇప్పుడు 'కల్కి 2898 ఎ.డి'ని చూస్తారని ఆశిస్తున్నా. నా గురువు, మార్గదర్శి బాలచందర్‌లాగా అసాధారణమైన మనుషులు చాలా సాధారణంగా కనిపిస్తుంటారు. అందుకే అలాంటివాళ్లతో మాట్లాడేవరకూ వాళ్లపై ఓ అభిప్రాయానికి రాను. సాధారణమైన వ్యక్తిలాగే వచ్చిన నాగ్ అశ్విన్ కథ చెప్పడంలో నేర్పుని చూసి అద్భుతం అనిపించింది. సినిమానీ అంతే నేర్పుగా తెరపైకి తీసుకొచ్చాడు' అన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ 'నేను కన్న కలల కంటే గొప్పది ఈ సినిమా. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణెలతో కలిసి నటించడం అద్భుతమైన అనుభవం' అన్నారు. దీపికా పదుకొణె మాట్లాడుతూ 'ఇందులో నేను తల్లి పాత్రలో కనిపిస్తా. నాగ్ అశ్విన్ కథ చెప్పినప్పుడు ఇదివరకెప్పుడూ లేని ఓ కొత్త అనుభవం కలిగింది' అన్నారు.

